


## ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 357 శుక్రవారం | 23 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల రూ. 5





# నో కాంప్రమైజ్..

హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను కాపాడడంతోపాటు అనుమతులు లేని, అక్రమంగా అనుమతులు పొంది నిర్మాణాలు పూర్తి చేసిన వారి భవనాలను సైతం నేలమట్టం చేస్తున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎసేట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) తరహా సంస్థను గ్రేటర్ వరంగల్ పరిధిలోనూ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధితోపాటు చుట్టు పక్కల గ్రామాల్లోని యాభైకి పైగా చెరువులు, కుంటలతోపాటు ప్రభుత్వ పార్కులు కనుమరుగు కాగా అనేక చెరువులు, కుంటలు, పార్కులు ఇప్పటికీ కబ్జా దారుల చేతుల్లోనే ఉన్నాయి. అయితే భూ ఆక్రమణలకు రాజకీయ నాయకుల అండదండలు మెండుగా ఉన్నందున ఇంతకాలం వారు ఆడింది ఆట.. పాడింది పాట అన్నట్లుగా సాగింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని భావించారు. సుప్రీంకోర్టు సైతం బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దంటూ సూచించింది. ఈ నేపథ్యంలో హైడ్రా తరహాలోనే వరంగల్ లోనూ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఒక సంస్థను ఏర్పాటు చేయడం ద్వారా అక్రమాలకు చెక్ పెట్టవచ్చంటూ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం డీసీపీ స్థాయి అధికారిని నియమించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సైతం అక్రమ కట్టడాలను నిలువరించేందుకు డీసీపీ స్థాయి అధికారిని నియమించబోతున్నట్లు ప్రకటించడం దీనిని మరింత బలాన్ని చేకూర్చుతోంది. - వరంగల్ వాయిస్, వరంగల్

- త్వరలో మనకూ హైడ్రా తరహా చట్టం
- ఆక్రమణలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా అడుగులు
- జీడబ్ల్యూఎంసీలో డీసీపీ స్థాయి అధికారితో నియామకం
- కార్యాచరణ రూపొందిస్తున్న ప్రభుత్వం
- ప్రభుత్వ భూములకు లభించనున్న విముక్తి



## రోడ్డుపై మిషన్ గన్

గుర్తించిన పారిశుద్ధ్య కార్మికుడు

విచారణ చేపట్టిన పోలీసులు

8లో..




## భద్రతకు ప్రాధాన్యం ఇవ్వండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అధికారులతో సమీక్షా సమావేశం




## అభివృద్ధి, సంక్షేమం బీజేపీ లక్ష్యం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి




# అభివృద్ధి, సంక్షేమం బీజేపీ లక్ష్యం

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తున్న బీజేపీకి అండగా ఉండాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కోరారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల-2024 కార్యక్రమం శుక్రవారం ధర్మారంలోని బీజేపీ వరంగల్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన, జిల్లా సభ్యత్వ నమోదు ప్రముఖ్ కుసుమ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వగురువుగా భారత్ మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావాలన్నా భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం అన్నారు. అవినీతికి ఆస్కారం లేని పాలన, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చే బీజేపీకి మరింత బలాన్ని ఇచ్చేందుకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. సభ్యత్వం నమోదు కోసం 8800002024 నంబర్ కి కాల్ చేస్తే వచ్చే లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ..సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెడుతున్న ప్రధాని మోదీ వికసిత భారత్ లో భాగం అయ్యేందుకు ఇది చక్కటి అవకాశం అని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కంటెస్టడ్ అభ్యర్థి అరూరి రమేష్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్ షా, వన్నాల వెంకటరమణ, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తిరుపతి రెడ్డి, బాకం హరిశంకర్, రాణా ప్రతాప్ రెడ్డి, నర్సంపేట కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి ప్రతాప్, జిల్లా పదాధికారులు, జిల్లా నాయకులు, వివిధ మోర్చా నాయకులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# అల్లోపతి మందుల జప్తు

## క్రిమినల్ కేసు నమోదు

**వరంగల్ వాయిస్, జనగామ :** ఈ రోజు విశ్వసనీయ సమాచారం మేరకు సహాయ సంచాలకులు, ఔషద నియంత్రణ శాఖ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో జనగామ జిల్లా ఔషద తనిఖీ అధికారి ఏలే బాలకృష్ణ, వరంగల్ జిల్లా అధికారి అరవింద్ సంయుక్త ఆధ్వర్యంలో జనగామ జిల్లా నవాబుపేట గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఇదే గ్రామంలో వైద్యుడి పేరుతో చెలామని అవుతున్న అలికట్టి కృష్ణ ఎలాంటి అనుమతులు లేకుండా మృదుల క్లినిక్ పేరుతో విక్రయాలు నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా 56 రకాల అల్లోపతి మందులను పంచ సాక్షుల సమక్షంలో పంచనామా నిర్వహించి సీజ్ చేయడంతోపాటు సదరు అర్హత లేని వైద్యుడిపై సెక్షన్ 18 సి డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.25 వేలు ఉంటుందన్నారు. జప్తు ప్రక్రియలో నవాబుపేట సబ్ సెంటర్ కు చెందిన ఎంఎల్ హెచ్ పి ఆర్.గాయత్రి, ఎంపిహెచ్ ఏ నల్ల ఇందిరమ్మ పాల్గొన్నారు. జప్తు చేసిన మందులను జనగామ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో సమర్పించారు.

# ఓటర్ల జాబితా సవరణ షురూ..

## అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఓటర్ల జాబితాలో సవరణల కోసం ఎన్నికల సంఘం ఓటర్లకు అవకాశాన్ని కల్పించిందని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఫొటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఫొటో వివరాలతో కూడిన ఓటర్ల జాబితాలో సవరణలు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. అక్టోబర్ 29న సవరణ చేసిన ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఆ రోజు నుంచి నవంబర్ 28 వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు జనవరి 1, 2025 అర్హత తేదీ అని పేర్కొన్నారు. తుది ఓటర్ల జాబితాను జనవరి 6, 2025 నాడు విడుదల చేస్తామన్నారు. ఓటర్ల జాబితాలో



సవరణలు కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎల్ఓలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ.శ్రీనివాస్ రావు, నిశాంత్, రజినీకాంత్, ఎండి నేహాల్, శ్యాంసుందర్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, ఎండి.ఫైజుల్లా, జయంత్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ఆదుకోవాలి

## పద్మశాలి సంఘం నాయకులు సత్యనారాయణ



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని పద్మశాలి సంఘం భూపాలపల్లి జిల్లా నాయకులు భీమనాథుని సత్యనారాయణ కోరారు. శుక్రవారం రేగొండ మండలంలోని రేపాక, చిట్యాల మండలం చల్లగారిగే గ్రామాల్లో పద్మశాలి కులస్తులను కలిసి వారి సాదక బాధకాలు తెలుసుకున్నారు. మగ్గం నేస్తున్న చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేనేత బంధు పథకాన్ని అమలు చేసి చేనేత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు నేసిన దుస్తులపై జీఎస్టీ రద్దు చేసి కార్మికుల పక్షాన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొరండ్ల సమ్మయ్య, బండి సతీష్, వెంగల నర్సయ్య, వెంగల కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నూతన ఆర్ఓఆర్-2024 ముసాయిదా చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా స్థాయిలో నూతన రెవెన్యూ (ఆర్ఓఆర్ )-2024 ముసాయిదా చట్టంపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులతో పాటు జిల్లాలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, విశ్రాంత రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన చట్టానికి సంబంధించి సలహాలు, సూచనలు ప్రభుత్వానికి నివేదించేందుకు చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చట్టంలో పొందుపరిచిన అంశాలతో పాటు ఇంకా ఏవైనా చేర్చాల్సిన అంశాలు, ఏవైనా లోపాలు ఉన్నట్లయితే ఈ చర్చా కార్యక్రమంలో తెలియజేసిన సలహాలు, సూచనలు దోహదపడతాయన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నూతన చట్టం రూపకల్పనకు సలహాలు, సూచనలు తీసుకుంటుందన్నారు. నూతన చట్టం ముసాయిదాపై చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సంబంధిత అంశాలను తెలియజేసేందుకు ఇదొక మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్యాంటీన్ సిద్ధం చేయండి

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ వాయిస్, వరంగల్ :** క్యాంటీన్ నిర్వహణకు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్మాణ పనులను శుక్రవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా క్యాంటీన్ లో పూర్తి చేసిన ప్లాస్టరింగ్ పనులను పరిశీలించిన కమిషనర్ క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పెయింటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ ర్యక్రమంలో టీపీఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, డీఈ రవి కిరణ్, ఏఈ రాగి శ్రీకాంత్, టీఎంసీ రమేష్, సీఓ రజిత, వర్క్ ఇన్స్పెక్టర్ కాంటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాతూ తీజ్ వేడుకలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పసుపు , కుంకుమలు చల్లగ చూడాలని, పాడి పంటలు, వ్యాపారాలు వృద్ధి చెందాలని, పిల్లా పాపలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలు ప్రాప్తించేలా శివపార్వతులను విశేష పూజలతో శుక్రవారం మార్వాడి మహిళలు సాతూ తీజ్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శ్రావణ మాసంలో మార్వాడి మహిళలు, యువతులు పవిత్ర హృదయాలతో నియమనిష్టలు, కఠోర ఉపవాసాలు, భక్తి భావంతో తమ ఆరాధ్య దైవాలు శివపార్వతులను పూజిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో ఆటవిడుపుగా గురిగింజల ఆటతో గడిపారు. రోజుకు మూడుసార్లు శివపార్వతులను ప్రత్యేక పూలతో అలంకరించి సాంప్రదాయ ఆటపాటలతో పూజిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలో శివపార్వతులను పూజించటం ద్వారా తాము కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని భక్తులు తెలిపారు.

## కులగణన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసు సెంటర్ లో ముత్యాల రాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన బీసీ హక్కుల సాధన సమితి సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు తాటి పాముల వెంకట్రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకుల విధానాల వలన బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, అన్ని రంగాల్లో తీవ్రమైన అన్యాయానికి గురయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. దేశ జనగణనలో బీసీ కులగణన జరపాలని, బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీల సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కుల గణన చేపట్టాలని, కులాల జనాభా లెక్కలు తేల్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం బీసీలు సమైక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ బీసీ పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఎండీ అంజద్ పాష, బండి నర్సయ్య, నరేందర్, మహేందర్, సారయ్య, రాజన్న, శరబంధం, సీపీఐ నాయకులు ఇంజం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## శామంతులను కలిసిన యువజన సంఘం నాయకులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గా శామంతుల శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా శివనగర్ లోని పద్మశాలి సేవా సంఘం, పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శామంతుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు బూదారపు భాస్కర్, ప్రధాన కార్యదర్శి, ఆడెపు శ్యామ్ సుందర్, కోశాధికారి మాచర్ల కిషన్ ప్రతినిధులు చింతల సోమేశ్వర్, కుడికాల మనోహర్, సుధాకర్, సింగం శ్రీనివాస్, నీరాజ్, మచ్చున శ్రీధర్, వలుస రాజమల్లు, రమేష్, రాజు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్‌ది సుదీర్ఘ పోరాటం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జనాభా నిష్పత్తి ప్రకారమే తమ వాటా అడుగుతున్నామని, మా పోరాటంలో న్యాయం ఉందని, అందుకు నిదర్శనమే సుప్రీం కోర్టు తీర్పు అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకించే వాళ్లంతా తమ ఉనికి కోసం మాత్రమే పోరాటం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఎస్పీ పార్టీ మేమెంతో మా వాటా అంతా అన్న నినాదామనే మాన్యశ్రీ కాన్సిరాం ఆలోచన విధానాన్ని తుంగలో తొక్కిన మాయావతి, సామాజిక న్యాయాన్ని వ్యతిరేకించిన సంఘాలు, పార్టీలన్నీ భవిష్యత్తులో ప్రజా క్షేత్రంలో కనుమరుగయితాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 సంవత్సరాలు సామాజిక న్యాయం కోసం భారతదేశంలోనే ఎవరు చేయలేని సుదీర్ఘ పోరాటం చేశారన్నారు. అనంతరం ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొలేపాక ఎల్లయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు దాదాపు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయన్నారు. ఈ వర్గీకరణ అంశం అనేది ఎవరి హక్కులను, రిజర్వేషన్లను తీసివేసేది కాదని, తమకు రావాల్సిన న్యాయమైన వాటాను మాత్రమే తాము కోరుకున్నామని తెలిపారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా జనాభా నిష్పత్తికి తగిన విధంగా రిజర్వేషన్ అడుగుతున్నామన్నారు. రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తామని చెప్పిందని గుర్తు చేశారు. ఎస్సీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంద్ నిర్వహించడం అంబేద్కర్ ఆలోచన విధానానికి విరుద్ధమని తెలియజేశారు. వర్గీకరణ వ్యతిరేక శక్తులకు ఎన్ని పార్టీలు మద్దతు తెలిపారో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మహబూబాబాద్ జిల్లా నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగేపొంగు శీను, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, జిల్లా ప్రచార కార్యదర్శి కందిపాటి భిక్షపతి, ఎంఎస్పీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండీ రజియా, ఎంఎస్పీ మహిళా జిల్లా అధికార ప్రతినిధి బోడ సుమిత్ర, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు దాసరి సంజీవ, పులి సోమయ్య, ఈదురు సైదులు, గుగ్గిళ్ల నవీన్, మిడతపల్లి జలంధర్, మిడతపల్లి సురేందర్, కంచనపెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి విరాళం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ 40వ డివిజన్ లోని ఉర్సు హరిజన వాడలో నూతనంగా నిర్మించచున్న పోచమ్మతల్లి దేవాలయం కోసం మాజీ కార్పొరేటర్, మాజీ కోఅప్షన్ మెంబర్ బత్తిని వసుంధర, కాంగ్రెస్ యువ నాయకులు బత్తిని అఖిల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని కలవగా కొండా మురళీ పోచమ్మ తల్లి దేవాలాయానికి రూ.1,1,116/- విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం గౌరవ అధ్యక్షుడు పోలేపాక రాజన్ బాబు, అధ్యక్షుడు పసునూరి మల్లేశం, ఉపాధ్యక్షులు మేకల లింగమూర్తి, పోలేపాక కుమారస్వామి, దౌడు మల్లేశం, ప్రధాన కార్యదర్శి మంద నవీన్, పసునూరి యాదగిరి, రాజు, రమేష్, పోలేపాక రాము, మేకల రవి, బోనాల క్రిష్ణమూర్తి, పసునూరి భీమయ్య, బోనల గోపాల్, మేకల శరభందం, పోలేపాక కొమురల్లి, సధిరం ధర్మేందర్, పసునూరి బాబు, పోలేపాక లోకేష్ బాబు, వర్కల అఖిల్, పసునూరి రాజగోపాల్, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనికి వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మున్సిపల్ కార్మికుల సమస్యలపై హనుమకొండలోని హరిత హోటల్ లో సీపీఐ తెలంగాణ రాష్ట్ర నిర్మాణ సమితి సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు తెలంగాణ మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏసు రత్నం, ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు కలిశారు. మున్సిపల్ కార్మికుల కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకోవాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మిక సంఘాల నాయకులు, మున్సిపల్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి మాదిగ, జేఏసీ వ్యవస్థాపకుడు ఏల్పుల ధర్మరాజు యాదవ్, ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాజారపు భాస్కర్, ఐఎన్టీయూసీ, అధ్యక్షులు పుల్ల రమేష్, టీఎంఈడబ్ల్యూఏ నాయకులు మున్నంగి రఘు, బొక్క ఏలియా పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ




**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** మండలంలోని రంగాపురం గ్రామంలో మొగుళ్లపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ముఖ్య అతిథులుగా హాజరై టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. దాతల సహకారంతో రంగాపురం గ్రామంలో మొత్తం 50 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇదే గ్రామం మాదిరిగా అన్ని గ్రామాల్లో ప్రజలు సంఘటితమై, స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, దొంగతనాలు చైన్ స్నాచింగ్, ఇతర నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. ఒక్క సీసీ కెమెరా యాభై మంది పోలీసులతో సమానమని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో రంగాపురం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు పలువురు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బలుగూరి సంతోష్ రావు, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సర్కిల్ సీఐ మల్లేష్, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, రేగొండ, గణపురం ఎస్సైలు అశోక్, శ్రావణ్ కుమార్, ప్రసాద్, సందీప్, అశోక్ లతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడితో పాటు పలువురు కాంగ్రెస్ ముఖ్య మండల, గ్రామ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# పర్యాటక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

## సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాకు వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ టూరిజం కార్పొరేషన్ లో గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, వారి వయోపరిమితిని 61 సంవత్సరాలకు పెంచాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డి.రాజాకు టూరిజం ఉద్యోగులు కోరారు. ఈ మేరకు సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో పాల్గొనేందుకు హనుమకొండకు విచ్చేసిన డి.రాజాకు టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సబ్బు రాజమౌళి మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని రాజాను కోరినట్లు చెప్పారు. టూరిజం కార్పొరేషన్ లో గత 23 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా తాము ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నామని, కానీ నేటివరకు తమను క్రమబద్ధీకరించలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిన తరువాత టూరిజం కార్పొరేషన్ కు 941 పోస్టులు కేటాయించారని, కాంట్రాక్టు పద్ధతిలో 170 మంది మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు. క్రమబద్ధీకరణ విషయంలో ఆర్థిక పరమైన బాధ్యత టూరిజం కార్పొరేషనే భరిస్తుందని కార్పొరేషన్ ఎండీ కూడా ప్రభుత్వానికి లేఖ రాశారని, ఇప్పటికైనా ప్రభుత్వం తమకు 61 సంవత్సరాల కాలపరిమితి పెంచుతూ రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధి కోసం రూ.1000 కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.సాంబశివ రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి, శ్యామ్, అజయ్, శ్రీనివాస్, తిరుపతి, సదానందం, రాఘవేంద్ర, కిరణ్, సతీష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై ఇంటింటి సర్వే



**వరంగల్ వాయిస్, కాటారం :** ప్రతి ఇంటింటికి తిరిగి ఓటు హక్కు పై అవగాహన కల్పించాలని, అదేవిధంగా అర్హులైన వారిని ఓటర్లుగా గుర్తించాలని కాటారం తహసీల్దార్ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిషత్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులకు ఓటరు జాబితా తయారీ, ఓటు హక్కు పై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి తప్పులు ఉన్న వాటిని ఫారం ఎనిమిది ద్వారా సరిచేయాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఎవరైనా చనిపోయిన ఎడల వారిని గుర్తించి ఫారం-7 లో నమోదు చేయాలని వివరించారు. వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఫారం ఆరు ద్వారా నూతనంగా ఓటు హక్కు కల్పించాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి పారదర్శకంగా ఓటరు జాబితాను తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్, బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లు, మండల తహసీల్దార్ కార్యాలయం సీనియర్ సహాయకులు, గిర్దావర్లు, జూనియర్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇగ్నోతో ఉపాధి, ఉద్యోగావకాశాలు

## ప్రవేశాల దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్ట్ 31

## ఇగ్నో సీనియర్ అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్ బొల్ల రాజు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీలో జులై -2024 సెషన్ కు సంబంధించిన వివిధ మాస్టర్, డిగ్రీ, పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికెట్ ప్రోగ్రాములకు దరఖాస్తులు చివరి తేదీ ఈ నెల 31 వరకు ఉందని, లాల్ బహదూర్, ఏవీవీ కాలేజీలలో నిర్వహించిన ప్రమోషనల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన హైదరాబాద్ రీజినల్ సెంటర్ సీనియర్ అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ బొల్లా రాజు మాట్లాడుతూ ఇగ్నో ప్రోగ్రాములతో పలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, దేశంలో ఇటీవల ఎన్ ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో అత్యుత్తమ ర్యాంకింగ్ తో బెస్ట్ ఓపెన్ యూనివర్సిటీ లో కేటగిరిలో మొదటి ర్యాంకులో నిలిచిందని పేర్కొన్నారు. వరంగల్ స్టడీ సెంటర్ లో పలు సర్టిఫికెట్, డిప్లొమా, పీజీ డిప్లొమా, డిగ్రీ, మాస్టర్స్ ప్రోగ్రాములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు డిగ్రీ ప్రోగ్రాముల్లో పూర్తి ఫీజు రాయితీ ఉందన్నారు. డిమాండ్ ఉన్న సర్టిఫికెట్ ఇన్ పౌల్ట్రీ ఫార్మింగ్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ రూరల్ డెవలప్ మెంట్, అర్బన్ ప్లానింగ్ అండ్ డెవలప్ మెంట్, డిప్లొమా ఇన్ న్యూట్రిషన్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్, పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ఇన్ జియో ఇన్ఫర్మాటిక్స్ లాంటి ఇతర ప్రోగ్రాంలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పూర్తి వివరాలకు అభ్యర్థులు www.ignou.ac.in వెబ్ సైట్ లో చూడాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్ రావు , కోఆర్డినేటర్ డాక్టర్ కె రాజేందర్ రెడ్డి, రమణారెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# యువత స్వశక్తితో ముందుకు నడవాలి




**వరంగల్ వాయిస్, కాజీపేట :** ఫాతిమా నగర్ లోని లోడి సాంఘిక సేవా సంస్థలో యువతీ యువకులకు జీవన నైపుణ్యాలు అనే అంశంపై మూడు రోజుల వర్క్ షాప్ శుక్రవారం ప్రారంభమైంది. ఇండియన్ సోషల్ ఇన్ స్టిట్యూట్ బెంగళూరు ముఖ్య భూమిక పోషిస్తున్న ఈ కార్యక్రమాన్ని లోడీ సాంఘిక సేవా సంస్థ, ఎఫ్ఎంఎం సర్వీస్ సొసైటీ, రికార్డు సర్వీస్ సొసైటీ హనుమకొండ సౌజన్యంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫాదర్ భాస్కర్, సీనియర్ జడ్జి, లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నా రెడ్డి, ఇండియన్ సోషల్ ఇన్ స్టిట్యూట్ బెంగుళూరు బాధ్యులు కరుణా రావు, తెలంగాణ స్టేట్ ఇంచార్జి, ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, రికార్డ్ సేవా సంస్థ ఫౌండర్ కుసుమ సురేష్, లోడీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరబాబు శ్రీకాంత్, రికార్డ్ సంస్థ సెంట్రల్ కోఆర్డినేటర్ కుసుమ కవిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 25 సంవత్సరాలు పైబడి 35 సంవత్సరాల లోపులో ఉన్నటువంటి యువతీ యువకులు 35 మంది పాల్గొనే ఈ కార్యక్రమం మూడు రోజులపాటు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. యువత స్వశక్తితో ముందుకు నడవాలని, జీవితంలో వారు అలవర్చుకోవలసిన విషయాలను ఈ వర్క్ షాప్ లో చర్చిస్తారు. నేను నా సమాజం, జీవిత నైపుణ్యాలు, మానవతా విలువలు, మానవ మనుగడ, ఆలోచన విధానం, విచక్షణా విధానంపై సమగ్ర అవగాహన కోసం కరుణాకర్ రావు, ఫాదర్ భాస్కర్, రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తారు. పాల్గొన్న వారికి చివరి రోజు సర్టిఫికెట్లు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

# ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించబడ్డాయి. మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవ ప్రాముఖ్యతను చంద్రయాన్-3 విజయాన్ని అంతరిక్ష పరిశోధనలో మన దేశ ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కే.వాసు, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్, వేణుగోపాల్, కిరణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీనారాయణ స్వామి కల్యాణోత్సవం



**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లా కేంద్రంలోని బాణాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం ఆగస్టు 23న శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కల్యాణోత్సవం తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి మార్గదర్శనంలో కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకలో పట్టణానికి చెందిన 1008 మంది సౌభాగ్యవతులైన మహిళలు పాల్గొని తరించారు. శ్రావణ మాసంలో జరిగే ఈ ఉత్సవంలో పాల్గొనే మహిళలకు సుమంగళిగా దీర్ఘాయుష్షు, ఆర్థిక పరమైన కష్టాల నివారణ జరుగుతుందని విశ్వాసం. విశిష్టమైన రీతిలో భక్తి ప్రపత్తులతో వేడుకలో పాల్గొన్న మహిళలకు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం పాక్షాన వాయినాలు ఇచ్చి శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి పక్షాన ప్రధానార్చకులు సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి మంగళశాసనాలతో ఒక్కొక్కరిని ఆశీర్వదించారు. కొంత మంది దేవాలయ శాశ్వత భక్తులు ఏర్పాట్లలో ఎలాంటి అవాంతరాలు ఇబ్బందులు జరగకుండా సహకరించారు. వీరితో పాటు విశేషమైన ఈ రోజు దేవాలయాన్ని అనేక మంది భక్తులు, పుర ప్రముఖులు సందర్శించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** రహస్య 28 జీవోతో సీపీఎస్ విధానాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయుల మెడకు చుట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని వాగ్దానం చేసి మ్యానిఫెస్టోలో పెట్టి నాలుగు రాష్ట్రాల్లో రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, మన రాష్ట్రంలో కూడా తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచి ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ సీతారాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ హర్షన, ఉపాధ్యాయులు మంగీలాల్, కవిత, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, సందీప్ కుమార్ పాల్గొన్నారు.

# అమెరికా హానర్‌కు ఎంపికైన మరిపెడ ఫొటోగ్రాఫర్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ఇమేజ్ కొలీగ్ సొసైటీ అమెరికా(ఐసీఎస్) వారు ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 28 మంది ఫొటోగ్రాఫర్లకు గౌరవ హానర్ లుగా ప్రకటించారు. అందులో భారత్ దేశం నుంచి 13 మందికి, తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిలో తెలంగాణ నుంచి నలుగురికి లో మరిపెడ కు చెందిన షేక్ ఫక్రుద్దీన్ ని హానర్ కు ఎంపిక చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన హానర్ కు ఎంపిక కావడంతో పలువురు ప్రముఖులు, ఫొటోగ్రాఫర్లు ఫక్రుద్దీన్ ను అభినందించారు. ఈ హానర్ రావడానికి సహకరించిన ఫటాన్ హుస్సేన్ ఖాన్ కి, ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమీ చైర్మన్ తమ్మా శ్రీనివాస్ రెడ్డికి, ముంబాయికి చెందిన సమీర్ మధుకర్ మోహితేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ హానర్ ప్రదానోత్సవం డిసెంబర్ 1న విజయవాడలో బాలోత్సవ్ భవన్ లో ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమీ ఆధ్వర్యంలో అందిస్తారు.

# ప్రపంచమంతా భారతదేశం వైపే చూస్తుంది

## కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి



**వరంగల్ వాయిస్, కేయూ :** "ప్రపంచం మొత్తం భారతదేశం వైపే చూస్తుంది"అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో "నేషనల్ స్పేస్ డే"సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశం అంతరిక్షరంగంలో కూడా తన ప్రతిభ పాటవాలు చూపెడుతుందని అన్నారు. చంద్రయాన్-3 విజయవంతమై ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా ఆ అపురూప సందర్భాన్ని గుర్తు చేసుకోవటం అభినందనీయమని అన్నారు. విక్రం సారబాయి, సతీష్ ధావన్, కస్తూరి రంగన్, ఏపీజే అబ్దుల్ కలాం సేవలతో పాటు అంతరిక్షంలోనికి పంపిన ఆర్యభట్ట, భాస్కరా, రోహిణి, కల్పన రాకెట్ లను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్ లాల్, ఆచార్య టి.శ్రీనివాస్, డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ మంజుల, డాక్టర్ ఇస్తారి, డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, సహాయ రిజిస్ట్రార్ లు లింగంపల్లి రాము, ప్రణయ కుమార్ తో పాటు గిడియన్ లు పాల్గొన్నారు. ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు నేతృత్వం వహించారు. ప్లకార్డ్స్, రంగు రంగుల బెల్లూన్ లు, జాతీయ జెండాలతో అందరిని ఆకట్టుకునే విధంగా సంబరాలు చేశారు.

# ఏఐసీడబ్ల్యూసీ జాతీయ సదస్సు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఏఐసీడబ్ల్యూసీ జాతీయ వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర శాఖ అధ్యక్షుడు త్రిపురోజు రవికుమార్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మెడికల్ షాపులు, ప్రైవేట్ నర్సింగు హోమ్ మెడికల్ కౌంటర్ల వివరాలు సేకరించగా అత్యధిక భాగం ఫార్మసిస్తులు లేనివిగాను, కేవలం ఫార్మసిస్ట్ ల సర్టిఫికెట్ లు లీజుకు తీసుకొని అనర్హులైన వ్యక్తులు మందుల విక్రయయాలు నిర్వహిస్తున్న విషయం తెలియవచ్చింది. కొన్ని ఆసుపత్రి కౌంటర్లలో డ్రగ్ లైసెన్స్ లేనివిగాను, కొన్ని చోట్ల చనిపోయిన వారి పురాతన ఫార్మసి డిప్లొమా సర్టిఫికెట్లు ఉన్నట్లుగా తెలిసింది. ఇలాంటి పరిస్థితులవల్ల వినియోగదారులు సరియైన మందులు పొందకుండా ఆరోగ్య, ఆర్థిక నష్టం పొందే అవకాశం ఉంది. సంఘటనలు కొన్ని గతంలో వెలుగులోకి వచ్చాయి కూడా, ఈ నేపథ్యంలో ఏఐసీడబ్ల్యూసీ రాష్ట్ర శాఖ సేకరించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని, వరంగల్ ఉమ్మడి జిల్లా సహాయ ఔషధ నియంత్రణ అధికారికి వినతి పత్రం అందిస్తూ, అన్ని షాపుల్లో ఫార్మసిస్ట్ పూర్తి వివరాలు, అతని ఫొటోతో సహా బహిరంగంగా ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. తద్వారా అసలైనా ఫార్మసిస్ట్ షాపును వినూయోగదారులు సులువుగా గుర్తించడమే కాక, అనర్హుల గుర్తింపు కూడా జరిపి తాగు చర్యలు తీసుకొనే అవకాశం ఉండగలదని వివరించారు. ఈ వివరాలు హనుమకొండలోని ఏఐసీడబ్ల్యూసీ కార్యాలయంలో ప్రతినిధులు రవికుమార్ కు వివరాలు అందించడమైనది. నేడు ఢిల్లీలో జరిగే జాతీయ సదస్సులో ఈ అంశంపై చర్చించి కేంద్ర అధికారుల ద్వారా చర్యలు చేపట్టడానికి కోరనున్నట్లు రవికుమార్ తెలిపారు.

# వయనాడ్‌కు సీపీఐ రూ.5.41లక్షల విరాళం

## జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాకు చెక్కు అందజేత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వయనాడు బాధితుల సహాయార్థం సీపీఐ రాష్ట్ర తెలంగాణ సమితి రూ.5లక్షల 41వేల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ మేరకు హనుమకొండలో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాకు రాష్ట్ర సమితి తరుపున పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ పిలుపు మేరకు స్పందించి సకాలంలో భూరి విరాళాన్ని అందించిన రాష్ట్ర సమితి నాయకత్వాన్ని డి.రాజా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, పశ్య పద్మ, బాగం హేమంతరావు, బాలమల్లేష్, ఈటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కే సాత్.. సబ్ వికాస్ విధానాన్ని మార్చుకున్న బీజేపీ

## సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** "మహిళలకు న్యాయం చేస్తాం.. సబ్ కే సాత్.. సబ్ వికాస్ అని ప్రకటించిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పుడు తమ నినాదాన్ని మార్చుకుని 'మాతో ఎవరుంటే.. మేము వారితో ఉంటామని కొత్త విధానాన్ని అమలు చేస్తున్నదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. అందులో భాగంగానే బీజేపీ వ్యతిరేక పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని గవర్నర్లతో పరిపాలిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ ప్రజల చేత ఎన్నుకోబడిన కర్నాటక ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతించడం అందుకు నిదర్శనమని విమర్శించారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానం రాజ్యాంగానికి, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. హనుమకొండలో జరుగుతున్న సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి నిర్మాణ సమావేశాల సందర్భంగా శుక్రవారం హరిత హెూటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, పశ్య పద్మ, కలవేణ శంకర్, ఎం.బాలనరసింహా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయ సారథి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతిలతో కలిసి డాక్టర్ నారాయణ మాట్లాడారు. కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య సంఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాడాన్ని డాక్టర్ నారాయణ స్వాగతించారు. ఈ సంఘటన వైద్యురాలి హత్యకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దోషిగా నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత పెద్ద దేశంలో బడ్జెట్ లో వైద్య రంగానికి కేవలం 1.35 శాతం ఖర్చు చేయడం సిగ్గుచేటని, ఇది వైద్య రంగంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ విమర్శించారు.

# 30న జీడబ్ల్యూఎంసీ ఎదుట ప్రజా ధర్నా

## కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ 40వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు శ్రద్ధ చూపని మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, అధికారుల వైఖరికి నిరసనగా ఈనెల 30న మహా నగర పాలక సంస్థ కార్యాలయం ముందు ప్రజా ధర్నా నిర్వహిస్తామని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం రోజున ఉర్సు ప్రతాప్ నగర్ లో జరిగిన సమావేశంలో కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద నగరమైన వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 40వ డివిజన్‌లో ఇప్పటికీ కొన్ని ప్రాంతాలలో మట్టి రోడ్లు ఉన్నాయని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, కరెంటు స్తంభాలు లేవని, కరెంటు స్తంభాలు ఉన్న విద్యుత్ లైట్లు అమర్చలేదని, డ్రైనేజీ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ వారు మార్కింగ్ ఇవ్వని కారణంగా మురుగునీరు స్మశానవాటికలోకి వస్తుందని, కొత్తగా వెలసిన కాలనీలో పైప్ లైన్ లేదని, మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 ఫీట్ల రోడ్డు కు టౌన్ ప్లానింగ్ వారు శ్రద్ధ చూపాక ఏర్పాటు చేయకపోవడం, పారిశుద్ధం లోపం వలన దోమల బాధతో ప్రజలు అనారోగ్యంతో గురవుతున్నారని అన్నారు. ఉర్సు కుమ్మరి వాడ హిందూ స్మశాన వాటిక, ఉర్సు కురుమ స్మశాన వాటిక ఉర్సు చెరువు వద్ద గల హిందూ స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేవన్నారు. సీఎంఏ నిధులతో చేపట్టవలసిన పనులను కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేశాడని, స్మార్ట్ సిటీ పనుల కింద చేపట్టవలసిన పనులు జాప్యం జరుగుతుందని అనేకమార్లు మేయర్, కమిషనర్, సంబంధిత అధికారులకు తెలియపరిచిన ఫలితం కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, ఈనెల 30న ప్రజా ధర్నా చేపట్టడం జరుగుతుందని మరుపల్ల రవి తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, కార్యదర్శి వనం కుమార్, నాయకులు మరుపల్ల గౌతమ్, సాదుల రంజిత్, శెట్టి మోహన్, గజ్జి సాంబయ్య, కళ్యాణపు వెంకటేశ్వర్లు, చీర రమేష్, కొలుపుల చంద్రకళ, ఎండా వహీదా పాల్గొన్నారు.

# కొత్త ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లుపై చర్చ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఒకప్పుడు ఆర్ఓఆర్ చట్టం వ్యవసాయ భూములకు సంబంధించింది మాత్రమేనని, రాబోయే ఆర్ఓఆర్ చట్టంలో వ్యవసాయ భూములతో పాటు ఆబాదీ, ఇంటి స్థలాలు అన్నీ ఉంటాయని ధరణి కమిటీ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన కొత్త ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లుపై జరిగిన చర్చా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే, అధికారులు, రైతులు, రైతు సంఘం నేతల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ భూమి నుంచి ఏ లాభం పొందాలన్నా హక్కుల రికార్డు కీలకమని, ధరణిలో ఉన్న తప్పులను సవరించుకుంటూ, ధరణిని హక్కుల రికార్డుగా కొనసాగించడానికి అవకాశం ఉందని, ఈరోజు ధరణిలోకి ఎక్కకుండా 18 లక్షల ఎకరాల భూమి ఉందని, ఈ నూతన చట్టం వస్తే రికార్డుల్లోకి ఎక్కనివి ఎక్కుతాయని, తప్పులను సరి చేసుకోవచ్చని, మరోసారి భూ రికార్డుల ప్రక్షాళన చేసుకునేందుకు అవకాశం ఉంటుందని, తెలంగాణలో 5వ ఆర్ఓఆర్ చట్టం అవుతుందని, దీనిపై ఎంత చర్చ జరిగితే అంత మంచిదని, ఒకసారి చట్టం చేస్తే 30 సంవత్సరాల వరకు సవరించకుండా పనికి వచ్చే విధంగా చేయాలని, అందుకే చట్టం ముసాయిదా బిల్లు తయారు కాకముందే ప్రజల మధ్యన చర్చకు పెడుతున్నామని, ప్రజలందరి సూచనలతో చట్టం చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, అడిషనల్ కలెక్టర్లు డేవిడ్, లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అధికారులు, రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకులారా సిగ్గుపడండి

## కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ నిధులను విడుదల చేసి లక్షలాది మంది రైతులకు మాఫీ చేసింది.. రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయించారు సీఎం రేవంత్ రెడ్డి.. ఆగస్ట్ నెలలోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనీ.. ఈ ఏడాది ఆగస్టులోనే తెలంగాణలోని రైతులందరూ రుణ విముక్తులయ్యారని, రెండు లక్షల రుణ భారం తీరి, నిజమైన స్వేచ్ఛను పొందారని కాంగ్రెస్ పార్టీ గీసుకొండ మండలాధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. రుణవిముక్తి పొందిన లక్షల మంది రైతులు తమ ఇళ్లలో పండుగ చేసుకుంటుంటే మరోవైపు బీఆర్ఎస్ నాయకుల కళ్లు మండుతున్నాయని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రైతుల పక్షాన మాట్లాడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు రైతుల కోసం మొసలి కన్నీరు కార్చుతున్నారని, రోడ్లపైకి వచ్చి ధర్నా చేసేందుకు కుట్ర చేస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలని విమర్శించారు. అసలు ఏ మొహం పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులు ధర్నాకు సిద్ధమవుతున్నారో రైతాంగానికి చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూడలేక కళ్లు మండుతున్న బీఆర్ఎస్ పార్టీ వైనాన్ని ప్రజలు చూస్తున్నారని, తప్పకుండా రైతులే తగిన సమాధానం చెబుతారని ఆయన హెచ్చరించారు..

# విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ వాయిస్, నర్సంపేట :** మలేరియా, డెంగీ విష జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శుక్రవారం నర్సంపేట మండలంలోని బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనఖీ చేశారు. ఫీవర్ సర్వే మందుల రికార్డులను తనిఖీ చేశారు. మలేరియా డెంగీ, విష జ్వరాల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా జ్వరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా పరీక్షలు చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలకు జ్వరాల టెస్ట్ కిట్లను అందించామని, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తిరగాలని కలెక్టర్ సూచించారు. ఒకవేళ మలేరియా, డెంగీ, విష జ్వరాలతో సీరియస్ గా ఉంటే ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని





సిబ్బందితో పాటు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. బానోజీపేటలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి అందిస్తున్న వైద్యం గురించి రోగులకు కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. హెల్త్ క్యాంప్ లో రోగులకు అందిస్తున్న ఔషధాలను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నర్సంపేటలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడంతో పాటు మెనూను తూచా తప్పకుండా పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పారిశుద్ధ్యం మెరుగుపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అరుణ్ చంద్ర, రెసిడెన్షియల్ స్కూల్ ప్రత్యేక అధికారి ఇసాక్ అలీ, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళాకారులకు నంది అవార్డులు ఇవ్వాలి

## ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** తెలంగాణ ప్రజానాట్యమండలి ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా తమ్మెర భవన్ లో జానపద కళాకారుల వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లే నరసింహ హాజరై మాట్లాడుతూ జానపద కళాకారులకు నంది అవార్డులు ఇవ్వాలని, కళాకారులను గుర్తించి గుర్తింపు కార్డు, హెల్త్ కార్డు అదేవిధంగా ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతరించిపోతున్న ప్రజా కళల్ని, ప్రజా సాహిత్యాన్ని, జానపద, పౌరాణిక, యక్షగానం, ఒగ్గు కథ కోలాటం ఒగ్గుడోలు, చిరుతల రామాయణ, గుసాడి, మధుర, ఆదివాసీ గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలని, పాశ్చాత్య పోకడలో మన సంస్కృతిని బతికించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్నం లక్ష్మీనారాయణ, కేతరాజు ఉప్పలయ్య ,రేగుంట చంద్రశేఖర్, దామర కృష్ణ, గన్నార రమేష్, సుప్రియ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# నిట్‌లో జాతీయ అంతరిక్ష దినోత్సవం



**వరంగల్ వాయిస్, వరంగల్ నిట్ :** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ సంస్థలోని విద్యార్థులు, ఫ్యాకల్టీలతో కలిసి 2024 జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల పాఠశాలల నుంచి దాదాపు 150 మంది పిల్లలు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ రోజు ప్రాముఖ్యత గురించి మాట్లాడిన నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి స్ఫూర్తిదాయకమైన ప్రారంభ వ్యాఖ్య చేశారు. విద్యార్థులతో ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ ప్రొ.రతీష్ కుమార్ మాట్లాడారు. విశిష్ట అతిథి, వక్త డాక్టర్ వి .ఎం చౌదరి నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ ) సెంటర్ ఇస్రో నుంచి సైంటిస్ట్ ఆహార భద్రత కోసం స్పేస్ అప్లికేషన్‌ల పాత్ర అనే అంశంపై ప్రసంగించారు. డాక్టర్ సీవీఎస్ కిరణ్ స్కైరూట్ ఏరోస్పేస్ వైస్ ప్రెసిడెంట్ చంద్రుని అన్వేషణ ప్రస్తుత పోకడలు, అవకాశాలపై ప్రసంగాన్ని అందించారు. అనంతరం అతిథులతో ఇంటరాక్టివ్ సెషన్ పాఠశాల పిల్లల కోసం ల్యాబ్ సందర్శనల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శిరీష్ హెచ్ సోనావానే, ప్రొఫెసర్ ఎల్.ఆంజనేయులు, ప్రొఫెసర్ డి.హరనాథ్, ప్రొఫెసర్ పి.సంపత్ కుమార్, ప్రొఫెసర్ ఉదయ్ కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

# ఈవీ శ్రీనివాస్ రావుకు అవార్డు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాద్ రవీంద్ర భారతిలో స్వర్ మహతి కళా పరిషత్ ఆధ్వర్యంలో సృజనోత్సవ్ -2024 అవార్డ్స్ ఫంక్షన్ జరిగింది. ఈ ఫంక్షన్ కు ముఖ్య అతిథిగా సోషల్ అక్టీవిస్ట్ ఈవీ శ్రీనివాస్ రావు పాల్గొనడం జరిగింది. ఈ అవార్డ్స్ ఫంక్షన్ లో స్వర్ మహతి కళా పరిషత్ అధ్యక్షుడు డా.బి.ఆదిత్య కిరణ్ చేతుల మీదుగా శుక్రవారం సామాజికవేత్త ఈవీ శ్రీనివాస్ రావుకు శాలువా, మెమెంటోతో సత్కరించి సేవా రత్న అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఈవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ భారత దేశ సనాతన కళలను పరిరక్షించి భావితరాలకు అందజేయాలన్నారు. ఇటువంటి వేడుకలు ఏర్పాటు చేయడం ద్వారా చిన్నారులకు ప్రొత్సాకరంగా ఉంటుందన్నారు. అదేవిదంగా సృజనోత్సవ్ - 2024 అవార్డ్స్ లో పాల్గొని అవార్డ్స్ తీసుకున్న దేశంలోని అన్ని రాష్ట్రాల కళాకారులకు, అవార్డ్స్ అందజేసిన వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా స్వర్ మహతి కళా పరిషత్ అధ్యక్షుడు డా.బి.ఆదిత్య కిరణ్ నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. 300 మంది అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. డాన్స్ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జీకె నాయుడు, హంస ఫౌండేషన్, టీవీఆర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తనయుడి మరణం తట్టుకోలేక తల్లి హఠాన్మరణం





**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పెంపుడు కుమారుడు మృతి చెందడంతో మృత దేహాన్ని చూసి తట్టుకోలేక మనోవేదనకు గురై తల్లి కూడా హఠాన్మరణం చెంది మరణంలోను తల్లి కుమారుడి వీడని బంధంగా నిలిచిన సంఘటన మహబూబాబాద్ జిల్లా శనిగపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మంద వెంకన్నకు ఇద్దరు భార్యలు స్వరూప, జ్యోతిలు. స్వరూపకు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు, జ్యోతికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. గతంలో వెంకన్న స్వరూపలు గత కొద్ది కాలం క్రితం మృతి చెందారు. వీరి కుమారుడు మంద రవి (32) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఖమ్మంలో ఉంటున్న పెంపుడు తల్లి జ్యోతి కుమారుడి మృతి చెందారని తెలుసుకొని శనిగపురం గ్రామానికి వచ్చి కుమారుడు మృతిదేహాన్ని చూసి మనోవేదనకు గురై హఠాన్మరణం చెందారు. గ్రామంలో పెంపుడు తల్లి...కుమారుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రవికి భార్య, కుమారుడు ఉన్నారు. రవి అంత్యక్రియలకు నాలుగేళ్ల కుమారుడు తలకొరివి పెట్టడంతో గ్రామస్తులు ఇంత చిన్న వయసులో ఎంత కష్టం వచ్చింది బిడ్డా అని కన్నీటి పర్యంతమయ్యారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కేసు తప్పదు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 12 మంది మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై జువెనైల్ కోర్టులో చార్జిషీట్స్ ఫైల్ చేయగా, ఒకరికి రూ.600 జరిమానా, మిగతా 11 మందికి ఒక రోజు బాలల అబ్జర్వేషన్ హోమ్ కు తరలించారు. ఇకపై వాహనాలు నడిపే మైనర్లను పట్టుకొని ఛార్జ్ షీట్ ఫైల్ చేసి కోర్టు ముందు హాజరు పరచడం, వారి తల్లిదండ్రులకు కాన్సెలింగ్ చేయడం జరుగుతుందని వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల శివనగర నందు గంగిషెట్టి మధురామ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ 250 భోజన ప్లేట్స్ ( రూ.25000 ) ట్రస్ట్ సభ్యులు జగదీశ్వర్ రిటైర్డ్ టీచర్ హుజురాబాద్ వాస్తవ్యులు, వారి అన్న దయానంద్ జ్ఞాపకార్థం అందించారు. అంతే కాక విద్యార్థులకు వెజ్ బిర్యాని కూడా పంపిణీ చేశారు. కీర్తి శేషులు మధురమ్మ కుటుంబ సభ్యులు మాత్రమే ఈ ట్రస్టును నిర్వహించడం, వారే నిధులు సమకూర్చుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గందె శ్రావణ్ కుమార్ సభాధ్యక్షుడిగా వ్యవహరించి ట్రస్ట్ సేవలను కొనియాడారు. అంతేకాక ట్రస్టు నిర్వాహకులు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సమయంలో పరీక్ష సమయంలో పరీక్ష మెటీరియల్, ఉత్తీర్ణత తర్వాత మెరిటోరియస్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని వారు తెలిపారు. త్వరలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శివనగర్ విద్యార్థులకు ప్లేట్స్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ జిల్లా ప్రభుత్వ సహాయ పరీక్షల విభాగ సంచాలకుడు బీపీసీ నరసింహారావు మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉండే ప్రభుత్వ పాఠశాలలను ఎంచుకొని ట్రస్ట్ నిర్వాహకులు తమ సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్బోధించారు. ట్రస్ట్ నిర్వాహకుడు జగదీశ్వర్ మాట్లాడుతూ సేవ చేయటానికి అవకాశం ఇచ్చిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల శివ నగర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. తమ ట్రస్ట్ ద్వారా



మాథ్స్ డే, సైన్స్ డే, ఎస్ఎస్సీ ఎగ్జామ్స్ పరీక్ష మెటీరియల్ పంపిణీ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ఎస్.భాగ్యలక్ష్మి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, దేవరాజ్, సంపత్ కుమార్, అంజయ్య, కవిత, జోత్స్న, నరేందర్, సందీప్, కిరణ్మయి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు గుది బండగా మారిన సీపీఎస్ విధాన్నాని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహ రావు ప్రభుత్వం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జడ్పీ స్కూల్ లో శుక్రవారం భోజన విరామ సమయంలో టీచర్లు శంకరయ్య, అప్పి రెడ్డి,సాహెబ్ అలీ, బట్లు శంకర్, అమీనా, దమయంతి, సీతారాములు, వెంకటేశ్వర్లులతో కలిసి నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి 1980 రూల్స్ ప్రకారం పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని కోరారు.

# హను-మాన్ హీరో మిరాయ్





'హను-మాన్'తో పాన్ ఇండియా సక్సెస్ అందుకుని, సూపర్ హీరో క్రేజ్‌ని సొంతం చేసుకున్న యంగ్ హీరో తేజ సజ్జా మరో పాన్ ఇండియా మూవీ 'మిరాయ్' తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్-అడ్వెంచర్‌లో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తునారు. శుక్రవారం తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా 'మిరాయ్' మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. పోస్టర్ విషయానికి వస్తే.. సినిమాలో తేజ సజ్జా పాత్రలోని కరేజియస్ స్పిరిట్‌ని హైలైట్ చేస్తూ పోస్టర్ అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పోస్టర్‌లో తేజ సజ్జా మండుతున్న ఐరెన్ రాడ్‌ను పట్టుకుని పైకి చూస్తున్నట్లు టెర్రిఫిక్‌గా కనిపిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితిలో చిక్కుకుపోయినప్పటికీ ఇంటెన్స్‌గా వున్నారు. బ్యాక్ డ్రాప్‌లో వెనుక ఒక పురాతన దేవాలయం ఉంది. ఈ పోస్టర్ ప్రేక్షకులని ఆకర్షించడమే కాకుండా.. సినిమాపై భారీగా అంచనాలను పెంచేస్తోంది. తేజ సజ్జా చాలా హార్డ్ వర్క్ చేసి సినిమా కోసం బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారనేది ఈ బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో స్పష్టంగా తెలుస్తోంది. న్యూ వరల్డ్‌ని క్రియేట్ చేయడంలో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని నైపుణ్యం ఎలాంటిదో ఇప్పటికే ప్రేక్షకులకు తెలుసు. మరో అద్భుతాన్ని ఆయన సినిమాతో ప్రేక్షకులకు చూపించబోతున్నారని, అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా టెక్నికల్‌గా టాప్ క్లాస్‌లో వుండబోతోందని మేకర్స్ చెబుతున్నారు. తేజ సజ్జ, మంచు మనోజ్ పాత్రలను పరిచయం చేసిన ఫస్ట్-లుక్ పోస్టర్లు, గ్లింప్స్‌లకు ట్రెమండస్ రెస్పాన్స్ రావడమే కాకుండా.. సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పాయి. ఈ కొత్త పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీతో పాటు డైలాగ్ రైటర్ మణిబాబు కరణంతో కలిసి స్క్రీన్‌ప్లే కూడా అందిస్తున్నారు. గౌరహరి సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమాను 8 భాషల్లో 18 ఏప్రిల్, 2డి, 3డి వెర్షన్‌లలో విడుదల చేస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

# టాలెంట్‌కు వేదికగా ..

## ఇమాన్వీ ఎంపికపై హను రాఘవపూడి



ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా కోసం కథానాయికగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ ఎస్మాయిల్‌ను చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో కథానాయికగా ఆమెను ఎంచుకోవడంపై దర్శకుడు హను రాఘవపూడి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సామాజిక మాధ్యమాల వల్ల కొత్త టాలెంట్‌ను వెతికి పట్టుకోవడం సులభ మైందన్నారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో కొత్త టాలెంట్‌ను వెలికితీయడంలో సామాజిక మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తమ కథకు అనుగుణంగా నటీనటులను ఎంపిక చేసుకోవడంలో ఫిల్మ్‌మేకర్స్‌కు సోషల్‌మీడియా ఎంతో సాయం చేస్తుంది. ఇమాన్వీ అందం, ప్రతిభ కలిగిన అమ్మాయి. అందరిలాగానే నేనూ ఆమె డ్యాన్స్ వీడియోలు చూస్తుంటా. ఆమె మంచి భరతనాట్యం డ్యాన్సర్. కళ్లతోనే ఎన్నో హావభావాలను పలికిస్తుంటుంది. అందుకే ఆమెకు ఒక అవకాశం ఇవ్వాలనుకున్నా అని హను చెప్పారు. ఆడిషన్స్, స్క్రీన్ టెస్ట్ అనంతరమే ఆమెను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆమెను సెలెక్ట్ చేయడం తన ఒక్కడి నిర్ణయం కాదని.. చిత్రబృందం మొత్తం నిర్ణయమని ఆయన తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితం కానుంది. ఇటీవల ఈ సినిమా పూజా కార్యక్రమం జరిగింది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇమాన్వీ విషయానికి వస్తే.. ఇన్‌స్టాగ్రామ్ స్టార్‌గా ఆమె యువతకు సుపరిచితురాలు. హిందీతో పాటు, తెలుగు, తమిళ పాటలకూ ఆమె వేసే స్టెప్‌లు ఎంతగానో అలరిస్తాయి. దాదాపు 7 లక్షల మంది ఆమెను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా ప్రకటించిన తర్వాత ఆ సంఖ్య మరింత పెరిగింది.





# నవ్వులు పూయించిన మారుతీనగర్ సుబ్రమణ్యం

రావు రమేష్ కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. ట్రైలర్, టీజర్‌తో ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో మంచి అంచనాలు తెచ్చుకున్న ఈ సినిమా శు క్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే అనేక ప్రాంతాలలో సినిమా షోలు స్టార్ట్ అవగా చాలామంది ఈ మూవీని చూసి తమ అభిప్రాయాలు తెలుపుతున్నారు. మధ్య తరగతి నిరుద్యోగికి అనుకోకుండా 10 లక్షలు లభిస్తే ఏం చేశాడనే కథతో రూపొందిన ఈ చిత్రం ఆద్యంతం నవ్వులు పూయించిందని, పెట్టిన డబ్బుకు సరిపోను ఎంటర్‌టైన్ మెంట్ ఇచ్చారని చాలామంది నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా అల్లు అర్జున్ రెఫరెన్సులు వాడిన విధానం సినిమాకే హైలెట్‌గా ఉందని, ఒకటి రెండు సందర్భాల్లో చిరంజీవి పాటలకు రావు రమేశ్ తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేశాడని కామొంట్లు సెడుతున్నారు. అదేవిధంగా పాటలు, బావున్నాయని, ఫస్టాప్ వరకు ఓ రీతిలో ఉన్న రావు రామేశ్ పాత్ర డబ్బులు వచ్చాక సెకండాఫ్‌లో మారిన విధానం బావుందని అంటున్నారు. సినిమాలో అక్కడక్కడ లాజిక్‌లు మిస్సయిన నవ్వులకు ఎలాంటి ఢోకాలేదని, ఈ ఏడాది బెస్ట్ కామెడీ చిత్రం ఇదేనని, చాలా రోజుల తర్వాత మంచి వినోదం ఇచ్చారని పోస్టులు పెడుతున్నారు. అతేగాక రావు రమేశ్ చేసిన డ్యాన్స్ క్లిప్పులను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. సినిమా అంతటినీ రావు రమేశ్ తన భుజాలపై మోస్తూ ఓ రేంజ్‌కు తీసుకెళ్లడాని, భార్యగా చేసిన ఇంద్రజ, కోడుకుగా చేసిన అంకిత్, రమ్య క్యారెక్టర్లు కూడా బాగా పండాయని చెబుతున్నారు. ముఖ్యంగా.. నా తండ్రి అల్లు అరవింద్, నా అన్నయ్య అల్లు అర్జున్ అంటూ రావు రమేశ్ కొడుకు క్యారెక్టర్ పదే పదే చెబుతూ , సినిమాలో తను ప్రేమించిన అమ్మాయిని ఊహించుకుంటూ పాడుకునే పాటల్లోనూ అల్లు అర్జున్ సూపర్ హిట్ సాంగ్స్ రీ క్రియేషన్ చేసిని విధానం చాలా హైలెట్‌గా ఉందని అంటున్నారు. ప్రతి ఒక్కరూ తప్పక చూడాల్సిందే అంటూ తమ తమ పోస్టులలో రాసుకొస్తున్నారు. వినోదంతో పాటు చక్కటి కుటుంబ విలువలతో తెరకెక్కిన ఈ 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' సినిమాను మిస్ చేయవద్దని కోరుతున్నారు.

# ప్రభాస్‌పై అర్షద్ వార్సీ తక్కువ చేస్తూ వ్యాఖ్యలు

## చర్యలు తీసుకోవాలంటూ మంచు విష్ణు లేఖ

కల్కి 2898 ఏడీ' సినిమాలో ప్రభాస్ పాత్ర గురించి తక్కువ చేస్తూ బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ మాట్లాడిన తీరుపై ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు స్పందించి ఖండించారు. తాజాగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మా అధ్యక్షుడు మంచు విష్ణు ఈ విషయంలో మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కు లేఖ రాశారు. 'కల్కి 2898 పై తన అభిప్రాయాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అర్షద్ వార్సీ పంచుకున్నారు. అయితే ఈ క్రమంలో ఆయన ప్రభాస్ పాత్ర గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అవి టాలీవుడ్ నటుడు, అభిమానుల మనోభావాల్ని దెబ్బతీసేలా ఉన్నాయని అధ్యక్షురాలు పూనమ్ ధిల్లాన్‌కు రాసిన లేఖలో మంచు విష్ణు పేర్కొన్నారు. 'ప్రతి వ్యక్తికి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు ఉంది. దాన్ని మేమూ గౌరవిస్తున్నాం. కానీ, అర్షద్ వ్యాఖ్యలు ప్రభాస్‌ను తక్కువ చేసేలా ఉన్నందుకు బాధపడుతున్నాం. సోషల్ మీడియా ఇలాంటి విషయాలు త్వరగా వైరల్ అవుతాయి. ఆ విషయాన్ని అందరూ గమనించాలి. మాటకు చాలా శక్తి ఉంటుంది. అది ఇద్దరి మధ్య బంధాలను బలపరచగలదు, గొడవలూ సృష్టించగలదు. అర్షద్ కామెంట్స్ నెగెటివిటీని తీసుకొచ్చేలా ఉన్నాయి. నటీనటుల మధ్య ఐక్యత, గౌరవం కోసం ఎప్పుడూ ముందుండే లసోసియేషన్ అర్షద్ వ్యాఖ్యలపై స్పందిస్తుందని నమ్ముతున్నాం. మీ మద్దతు కోసం ఎదురుచూస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి కామెంట్స్ చేయకుండా ఆయనకు సూచనలు చేస్తారని ఆశిస్తున్నాం. ప్రాంతాలతో, భాషతో సంబంధం లేకుండా నటీనటులంతా గౌరవంగా ఉండాలని కోరుతున్నాం. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని అందరూ గుర్తుంచుకోవాలి. ఈ ఐక్యతను కాపాడుకుందాం అని తన లేఖలో మంచు విష్ణు అన్నారు.



# భద్రతకు ప్రాధాన్యం ఇవ్వండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

### అధికారులతో సమీక్షా సమావేశం



**వరంగల్ వాయిస్, క్రైం :** మహిళలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధికి చెందిన పోలీస్ అధికారులతో ఆయన శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా జోన్లవారిగా పెండింగ్ కేసులు, ప్రస్తుత స్థితిగతులు, నిందితుల అరెస్టుకు గల జాప్యంపై సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించిన కేసులు, ఫోక్సో, గంజాయి, సైబర్, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ, ఎస్టీ కేసులపై ఆయన సమీక్షించారు. నేరాల నియంత్రణకు ఉన్నతాధికారులు సైతం రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని, ఎప్పటికప్పుడు క్రింది స్థాయి సిబ్బంది పనితీరు పర్యవేక్షించాలని సూచించారు. యువత తాత్కాలిక జల్సాల కోసం తప్పుడు మార్గాలను ఎంచుకుంటున్నారని, తద్వారా నేరాలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. స్టేషన్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ బాధితులకు న్యాయం చేయాలన్నారు. నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్, వెస్ట్‌జోన్ డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు, రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# 25న మహాదేవ స్వామి ఆధ్వర్యంలో ధార్మిక ప్రవచనం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆధ్యాత్మికంగా శ్రేష్టమైన శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు హనుమకొండ గుడిబండల్ సమీపంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో సద్గురు మహాదేవ స్వామి ఆధ్వర్యంలో ధార్మిక ప్రవచనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం, జంగమ సమాజం సంయుక్త ఆధ్వర్యంలో దీనిని ఏర్పాటు చేసినట్లు సంఘం ప్రతినిధులు నానం రాజయ్య, గుండవరం విధు మౌళి, జంగమ సమాజం అధ్యక్షులు గురుమూర్తి గురు దత్త, వర్కింగ్ ప్రెసిడెంట్ కొగిలివాయి మఠం సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి గుడిమెట్ల ప్రాంతంలో సద్గురు మహాదేవ స్వామి వేద పాఠశాల నిర్వహిస్తున్నారు. అనేక ఆధ్యాత్మిక ప్రవచనాలు ఇస్తున్న స్వామీజీ సమాజంలోని పరిస్థితులను అన్వయం చేస్తూ ప్రజలను చైతన్యపరిచే విధంగా సందేశాత్మకంగా ధార్మిక ప్రవచనాన్ని ఇస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్, జంగమ సమాజానికి చెందిన వారే కాకుండా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు.

# రోడ్డుపై మిషన్ గన్

## గుర్తించిన పారిశుద్ధ్య కార్మికుడు

### విచారణ చేపట్టిన పోలీసులు




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంజీఎం జంక్షన్ ప్రాంతంలో రోడ్డుపై 9ఎంఎం కార్బన్ మిషన్ గన్ కనిపించింది. ఈ సంఘటన శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. రోజువారీ మాదిరిగానే ఉదయమే విధుల్లోకి వచ్చిన వరంగల్ మహానగరపాలక సంస్థ పారిశుద్ధ కార్మికుడు రోడ్డుపై పడి ఉన్న తుపాకిని చూసి ఖంగు తిన్నారు. వెంటనే ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించారు. దానిని తీసుకొచ్చి గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు అందజేశారు. ఆమె స్థానిక పోలీసులకు సమాచారాన్ని అందించారు. రంగ ప్రవేశం చేసిన మట్టేవాడ పోలీసులు తుపాకిని స్వాధీనం చేసుకోవడంతోపాటు దీనిపై పూర్తి స్థాయి విచారణ చేస్తున్నారు. అయితే యూనివర్సిటీ పరిధిలో ఉన్న 58వ బెటాలియన్ ను డీసీఎం వ్యాన్ లో మణిపూర్ తరలిస్తున్న క్రమంలో ఓ సీఆర్ పీఎఫ్ కానిస్టేబుల్ తుపాకి జారి పడినట్లుగా ప్రాథమికంగా అంచనా వేశారు.



# అంగవైకల్య బాలలకు వసతి గృహం

## రూ.2 కోట్లతో ఏర్పాటు

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాలసముద్రంలోని 30వ డివిజన్ చిల్డ్రన్స్ పార్క్ ఆవరణలో 15వ ఆర్థిక సంఘానికి చెందిన రూ. 2 కోట్ల నిధులతో నిర్మించనున్న అంగవైకల్య పిల్లలకు వసతి గృహం, ఆడిటోరియం, పార్క్ సుందరీకరణ పనులను శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డిలతో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఏకశిల పార్క్ ఆవరణలో నిర్మాణం చేపడుతున్నందున వృక్షాలను పరిరక్షించేలా ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. పార్క్ లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే కనీస బాధ్యత మనపై ఉందన్నారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ హైడ్రా తరహా అక్రమ కట్టడాలను చెక్ పెట్టేందుకు డీసీపీ అధికారిని నియమించబోతున్నామన్నారు. తద్వారా పట్టణంలో ఖబ్జాలకు గురైన పార్క్ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, ప్రైవేట్ స్థలాలకు విముక్తి లభించనుందన్నారు. మహానగరంలో ఉన్న భద్రకాళీ బండ్, పద్మాక్షి గార్డెన్, ఏకాశీల పార్క్, పబ్లిక్ గార్డెన్ ఇతర పార్క్ ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకునేలా పోలీస్ శాఖకు ఖచ్చితమైనా ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కేశి రెడ్డి మాధవి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, బొంత సారంగం, వల్లపు రమేష్, పార్టీ నాయకులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు.. అన్నీ నేర్పించలేదు



టీఎన్ శేషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్‌గా ఉండగా భార్యతో కలిసి పిక్నిక్ కోసం ఉత్తర ప్రదేశ్‌లోని ఒక ప్రదేశానికి వెళుతున్నారు.. మార్గమధ్యలో పిచ్చుక గూళ్లతో నిండిన పెద్ద మామిడి తోటను వారు చూశారు. అవి చూసి ముచ్చటపడిన శేషన్ భార్య రెండు గూళ్లను ఇంటికి తీసుకెళ్లాలనుకుంది. సమీపంలో ఆవులను మేపుతున్న ఒక యువకుడిని పోలీస్ ఎస్కార్ట్ వారితో పిలిపించి, పిచ్చుక గూళ్లను తీసిస్తే, రూ.10 ఇస్తామని ఆశ చూపారు. ఆ కుర్రవాడు ఒప్పుకోక పోవడంతో, రేటు పెంచి రూ.50 ఇస్తామన్నారు శేషన్. వెంట ఉన్న పోలీసులు కూడా స్వామి భక్తితో గూళ్లు తియ్యమని యువకుడిపై ఒత్తిడి చేశారు. అయినా బెదరని ఆ యువకుడు 'మీరు 50 కాదు, ఎంత ఇచ్చినా, పిచ్చుక గూళ్లను తీసి ఇవ్వలేను.. నేను మీరిచ్చే డబ్బుకు ఆశపడి ఆ పిచ్చుక గూళ్లను తొలగిస్తే, ఆ గూళ్ల లోపల ఉండే పిల్ల పిచ్చుకలు ఏమి కావాలి? అలాగే సాయంత్రం తల్లి పిచ్చుక పిల్లలకు ఆహారం తీసుకు వచ్చినప్పుడు పిల్లలు కనిపించక పోతే ఎంత బాధపడుతుంది? అన్నాడు. ఇది విన్న శేషన్ దంపతులు షాక్ అయ్యారు. 'నా స్థానం, నా హోదా, నా సర్వీసు, నా చదువు, నా ఐఏఎస్ అన్నీ కూడా ఆ ఆవులను కాసే యువకుడి విజ్ఞత ముందు ఎందుకు కొరగానివనిపించింది. తిరిగి వచ్చిన తరువాత కూడా ఈ సంఘటన మమ్మల్ని అపరాధ భావంతో రోజుల తరబడి వెంటాడుతూనే ఉంది. విద్య, స్థానం లేదా సాంఘిక హోదా అన్నవి మానవత్వం యొక్క కొలతల ముందు దిగదుడుపే.. అన్నారు శేషన్. మేనేజ్‌మెంట్ సెమినార్‌లో అక్కడి విద్యార్థులకు టీఎన్ శేషన్ చెప్పిన ఒక అతి గొప్ప అనుభవం ఇది.

**– కంతంశెట్టి లక్ష్మణ్ రావు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్**

# గర్భిణిలకు వైద్య పరీక్షలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా పెద్దమ్మగడ్డ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో శుక్రవారం స్థానిక డాక్టర్ రోహిత్ ఆధ్వర్యంలో గర్భిణిలకు వైద్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్త పరీక్ష, బీపీ, బరువు తదితర పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను అందజేశారు. గర్భిణిలకు అనారోగ్య సమస్యలు ఉంటే వారిని 102 వాహనంలో వరంగల్ లోని సీకేఎం, హనుమకొండలోని జీఎంహెచ్ కు తరలిస్తున్నట్లు డాక్టర్ రోహిత్ తెలిపారు. ప్రతి శుక్రవారం ఉదయం 9.30గంటలనుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్న గర్భిణిల హెల్త్ చెకప్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com